# క్రీడాకారులకు ఐటీడీఏ పీవో అభినందన



**భద్రాచలం, ఆగస్టు 25, ప్రజాజ్యోతి :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో 34వ సౌత్ జోన్ మీట్ హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో భద్రాచలానికి చెందిన బట్ట పృధ్విక 100 మీటర్ల హ్యాండిల్స్ లో రెండవ స్థానం, జావలింగ్ త్రోలో ఎస్కే.అమ్రిన్ రెండవ స్థానం, కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్– 15 ఎస్ ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో బంగారుపతకం సాధించి విజేతగా నిలిచి ట్రోఫీ కైవసం చేసుకున్న విద్యార్థులకు రూ.10వేల విలువైన

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 26 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 10


# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరపాలి

- భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట

**భద్రాచలం, ఆగస్టు 25,ప్రజాజ్యోతి :** ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరిగేలా చూడాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అధికారులు, గణేష్ ఉత్సవకమిటీ సభ్యులకు సూచించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తో కలిసి ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ సూచనల మేరకు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అధికారులకు అందించాలని, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవకమిటీ సభ్యులకు సూచనలు, సలహాలు అందించాలని, గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంతవాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. భక్తమండలి సభ్యులు సభ్యులు మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పనిసరిగా విద్యుత్శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలపై

మిగతా 2 లో...





## అయ్యో పాపం..

# చిన్నారికెంత కష్టం

- పోలీస్ స్టేషన్ లో తండ్రి... తిరిగిరాని లోకాలకు తల్లి
- తల్లికి అంత్యక్రియలు నిర్వహించిన చిన్నారి
- రాస్తారోకో నిర్వహించిన లక్ష్మి ప్రసన్న బంధువులు,
- ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులపై దాడి

**అశ్వారావుపేట, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** ఆదివారం అనుమానస్పద స్థితిలో మృతి చెందిన లక్ష్మీ ప్రసన్న మృతదేహానికి ఆమె కుమార్తె చిన్నారి ఇన్విత అంత్యక్రియలు నిర్వహించటం పలువురిని కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే ఆదివారం పూల నరేష్ బాబు భార్య లక్ష్మీ ప్రసన్న రాజమండ్రిలో ఓ హాస్పటల్లో చికిత్స పొందుతూ అనుమానస్పద స్థితిలో మృతి చెందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో లక్ష్మీ ప్రసన్న మృతదేహం రాజమండ్రి నుండి అశ్వారావుపేట చేరుకుంటుందన్న సమాచారం అందుకున్న ఆమె బంధువులు అశ్వారావుపేట సరిహద్దుల్లో అంబులెన్స్ ను ఆపి ఆమె భర్త, బంధువులపై దాడి చేశారు. స్పందించిన పోలీసులు ఆమె భర్తను భర్త తరుపున బంధువులను అదుపులోకి తీసుకొని

మిగతా 2 లో...

# అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



- గిరిజన దర్బార్ లో ఐటీడీఏ పీవో రాహుల్

**భద్రాచలం, ఆగస్టు 25,ప్రజాజ్యోతి :** అర్హులైన గిరిజనులందరికీ ప్రభుత్వం, ఐటీడీఏ ద్వారా అందించే సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో

మిగతా 2 లో...

# సైబర్ నేరాలకు పాల్పడిన 13 మంది అరెస్ట్

- 12 సెల్ ఫోన్లు, ఒక బ్యాంక్ పాస్ బుక్ స్వాధీనం

**టేకులపల్లి, ఆగస్ట్ 25, ప్రజాజ్యోతి:** గత రెండు రోజుల క్రితం ఎన్సీఆర్పి (నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్) ద్వారా జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు అందిన ఫిర్యాదుల మేరకు టేకులపల్లి పోలీసులు, జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు సంయుక్తంగా ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం 2.30గంటల సమయంలో టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న 13మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని,వారి వద్ద నుంచి 12 సెల్ ఫోన్లు, ఒక బ్యాంక్ పాస్ బుక్ స్వాధీనం చేస్తున్నట్టు జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ తెలిపారు.సోమవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి వివరాలను వెల్లడించారు. టేకులపల్లిలో మీ–సేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్న

మిగతా 2 లో...



## క్రీడాకారులకు ఐటీడీఏ పీవో అభినందన

(మొదటి పేజీ తరువాయి...)

రెండు జతల ట్రాకింగ్ షూస్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి గోల్డ్ మెడల్స్ సాధించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని, గిరిజన విద్యార్థులకు ఐటీడీఏ నుంచి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, కోచ్లు గిరిప్రసాద్, సోమభద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



(మొదటి పేజీ తరువాయి...)

పీవో గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత త్వరగా అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని యూనిట్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు పెట్టుకున్న అర్జీల్లో పోడు భూములు, వ్యక్తిగత, భూ సమస్యలు, గిరిజన గురుకులాల్లో ఇంటర్మీడియట్, ఐదవతరగతిలో సీట్లు ఇప్పించడం, గిరిజన వికాసం ద్వారాబోర్లు వేసుకోవడానికి అనుమతి, ట్రైకార్ ద్వారా బోరు, కరెంటు, మోటారు వేసుకోవడానికి అనుమతులు, వితంతు పెన్షన్లు, పోడు పట్టాల పేర్లు మార్పు, కిరాణాషాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు పెట్టుకునేందుకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులు, ఉన్నత చదువుకు ఆర్థికసాయం తదితర వాటికి సంబంధించి అర్జీలు గిరిజనులు సమర్పించారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వసంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడ్రాజ్, ఏవో సున్నం రాంబాబు, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, ఆర్సీవో గురుకులం అరుణకుమారి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హరీష్, డిప్యూటీ డీఎంహెచ్వో సైదులు, ఎస్వి భాస్కర్, కొండరెడ్ల అధికారి రాజారావు, ఏపీవో పవర్ వేణు, ఉద్యానాధికారి ఉదయ్కుమార్, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఐవో లింగానాయక్, జేడీఎం హరికృష్ణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనసూయ, సిబ్బంది ముదిరాజ్, భార్గవి, మోహన్, నాగేశ్వరరావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో పాపం.. చిన్నారికేంత కష్టం



(మొదటి పేజీ తరువాయి...)

స్టేషన్ కు తరలించారు. అప్పటికి శాంతించని లక్ష్మీ ప్రసన్న బంధువులు పోలీస్ స్టేషన్ వద్ద రాస్తారోకో నిర్వహించగా భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మృతురాలికి న్యాయం చేస్తామని నిందితులకు శిక్ష పడేలా చూస్తామని పోలీసులు సర్ది చెప్పడంతో శాంతించిన మృతురాలు బంధువులు ఆమె అంత్యక్రియలు నిర్వహించేందుకు మాత్రం నిరాకరించారు. దీంతో చేసేది లేక లక్ష్మీ ప్రసన్న కూతురు మూడు సంవత్సరాల చిన్నారి ఇన్విత తల్లికి అంత్యక్రియలు నిర్వహించారు. మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో మున్నూరు కాపు సంఘం సభ్యులు, పాత్రికేయ మిత్రులు లక్ష్మీ ప్రసన్న అంత్యక్రియలను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో రవి కిరణ్, మౌలాలి, తిరుమల శెట్టి అప్పారావు, మాసబత్తుల శ్రీనివాసరావు, కాసిం , యర్రం అప్పారావు, అయ్యప్ప, కట్ట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరపాలి

(మొదటి పేజీ తరువాయి...)

విద్యుత్ అధికారులు మండపాల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. విద్యుత్ తీగలకు తగలకుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని, మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి అని, ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అధికారులందరూ గణేష్ నిమజ్జనానికి పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు. నిమజ్జనం రూట్లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుంచి ధృవీకరణ తీసుకోవాలని, ప్రతి గణేష్ మండపం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తి పాటలు మాత్రమే వినిపించాలే తప్ప మతాలు, వర్గాలు మనోభావాలను గౌరవించాలని, అధికారులు, ఉత్సవకమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు, ఉత్సవకమిటీ సభ్యులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అధికారులకు సహకరించాలన్నారు. నిమజ్జన సమయంలో గోదావరి వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండి గజ ఈతగాళ్లు, క్రేన్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఈవోఎస్ఎస్ఆర్డీ అజయ్కుమార్, ఏడీ ఫిషరీస్ ఇంతియాజ్ఖాన్, డీఈ ఆర్అండ్ బి హరిలాల్, ఎంవీఐ పుల్లయ్య, డిప్యూటీ డీఎంహెచ్వో చైతన్య, ట్రాన్స్కో డీఈ జీవన కుమార్, తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నారాయణ, వివిధ మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## అక్రమ ఆయుధాలు, గంజాయి రవాణా కేసు ఛేదనలో మెరిసిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం టీమ్



**కొత్తగూడెం (క్రైమ్), ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇటీవల అక్రమ మారణాయుధాలు, నిషేధిత ఎండు గంజాయి రవాణాను చాకచక్యంగా ఛేధించి, ముద్దాయిలను పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం టీమ్ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అభినందించారు. హైదరాబాద్ అబ్కారీ భవన్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ బృందానికి రూ.50 వేల నగదు పురస్కారం తోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.

**ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ప్రశంస..**

"ఖమ్మం టీమ్ ప్రదర్శించిన ధైర్యం, కర్తవ్యనిబద్ధత ఇతర విభాగాలకూ ఆదర్శంగా నిలుస్తుంది. అక్రమ రవాణాను అరికట్టడంలో ఇలాంటి చర్యలు కొనసాగాలి" అని డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ప్రశంసించారు.

పురస్కారం పొందిన టీమ్ సభ్యులు

ఈ సందర్భంగా ప్రశంసలు అందుకున్న సభ్యులు:

1. జి. గణేష్ – సహాయ కమిషనర్
2. ఎస్. రమేష్ – ఎన్ఫోర్స్మెంట్ అధికారి
3. చ. శ్రీ హరి రావు – ఎన్ఫోర్స్మెంట్ ఉప నిరీక్షకుడు
4. ఎం.ఏ. కరీం – హెడ్ కానిస్టేబుల్
5. జి. బాలు – హెడ్ కానిస్టేబుల్
6. కె. సుధీర్ – కానిస్టేబుల్
7. టి. వెంకట్ – కానిస్టేబుల్
8. పి. హరీష్ – కానిస్టేబుల్
9. వి. హనుమంతరావు – కానిస్టేబుల్
10. పి. విజయ్ – కానిస్టేబుల్
11. డి. వీరబాబు – కానిస్టేబుల్
12. కె. ఉపేందర్ – కానిస్టేబుల్

## సైబర్ నేరాలకు పాల్పడిన 13 మంది అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

బోడా శ్రీధర్ అనే వ్యక్తికి టెలిగ్రామ్ యాప్ ద్వారా పరిచయమైన సైబర్ నేరగాళ్లు ఇతరులకు నగదును బదిలీ చేస్తే కమీషన్ ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇతనితో పాటు టేకులపల్లి మండలానికి చెందిన మరో 12 మంది చదువుకున్న యువకులు నకిలీ పత్రాలతో 60 కరెంట్ అకౌంట్లను తెరిచి ఇతరుల బ్యాంకు ఖాతాలలోకి నగదును పంపిస్తూ కమీషన్లు పొందుతూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.గత 6 నెలలుగా మొత్తం రూ.8.5 కోట్ల లావాదేవీలు జరిగినట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరి వద్ద నుండి 12 సెల్ ఫోన్లు, ఒక బ్యాంకు పాస్ బుక్ ను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వీరి బ్యాంక్ ఖాతాలపై 108 ఫిర్యాదులు అందాయని తెలిపారు. మండలానికి చెందిన బోడ శ్రీధర్, బోడ రాజేష్, బోడ రాజన్న, బానోత్ జగదీశ్, తేజావత్ నరేష్, పోలెపొంగు పవన్ కళ్యాణ్, భూక్యా వీరన్న,జాటోత్ నరేష్,బోడ జంపన్న, బోడ రాజారామ్, భూక్యా ప్రవీణ్, మాలోత్ ప్రవీణ్, ఉరిమళ్ళ భరత్ కృష్ణలను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం ఇల్లందు కోర్టుకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా అమాయకుల ఖాతాల నుండి డబ్బులను కాజేయాలని చూస్తున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎవరైనా సైబర్ నేరానికి గురై నగదును కోల్పోతే వెంటనే1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే కోల్పోయిన నగదును తిరిగి పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.సైబర్ నేరగాళ్లను పట్టుకున్న టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ ఏ.రాజేందర్, సైబర్ క్రైమ్ సీఐ ఎస్.జితేందర్, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

## రైతు సంక్షేమమే.. గాంధీ పదం అజెండా

- సీతారామ ప్రాజెక్ట్ తో ఒక్క ఎకరానికీ నీళ్లు ఇవ్వని ప్రభుత్వం
- రైతు సంక్షేమమే ప్రధాన అజెండా.. ప్రత్యామ్నాయం గాంధీపదమే
- విలేకరుల సమావేశంలో గాంధీపదం రాష్ట్ర కన్వీనర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి



**కొత్తగూడెం, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గాంధీపదం తరఫున అభ్యర్థులను నిలబెట్టి పోటీ చేస్తామని, రైతుల సంక్షేమమే మా ప్రధాన ఎజెండా అని రాష్ట్ర కన్వీనర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి ప్రకటించారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలోని సూర్య ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన రైతాంగాన్ని పూర్తిగా నిరాశపరిచిందని ఆయన మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వలేకపోవడం ప్రభుత్వం వైఫల్యమని శంకర్ రెడ్డి ధ్వజమెత్తారు. అశ్వాపురం, బూర్గంపాడు, పాల్వంచ, కొత్తగూడెం సహా అనేక మండలాల రైతులు నీటి కోసం ఆశలు పెట్టుకున్నా, మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల నిర్లక్ష్యం వల్ల నట్టేట మునిగారని తీవ్రంగా విమర్శించారు. రైతులపై పెరిగిన ఇన్పుట్ ఖర్చులు, సాగునీటి సమస్యలు, పంటలకు మద్దతు ధరలు రాకపోవడం వంటి అంశాలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో విఫలమైందని పేర్కొన్నారు. రైతాంగానికి న్యాయం చేయాలంటే ఉద్యమాలే మార్గమని, అందుకే గాంధీపదం తరపున త్వరలోనే సంతకాల సేకరణ కార్యక్రమం చేపడతామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులోనూ అవకతవకలు జరిగాయని, డబ్బులు తీసుకుని ఇండ్లు కేటాయించారనే ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. అర్హులైన పేదలు, వృద్ధులు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత పాటిస్తామని, యువతకు, మహిళలకు అవకాశాలు కల్పిస్తామని శంకర్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే తమ ప్రాధాన్య అజెండా అని, మేనిఫెస్టోలో రైతుల ప్రయోజనాలను కాపాడే విధానాలను చేర్చుతున్నామని తెలిపారు. ప్రజలు ఈ సారి నిజమైన ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారని, ఆ విశ్వాసాన్ని గాంధీపదం నిలబెట్టుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గాంధీపదం జిల్లా కన్వీనర్ చింతల చెరువు గోర్షోం, నాయకులు సూరెడ్డి సందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తున్న

# బడా బాబులకు అధికారుల మద్దతు?

- **అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ సేవాలాల్ బంజారా సంఘం**



**కొత్తగూడెం, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను అధికారులు తొక్కిపారేస్తున్నారని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ మండిపడ్డారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఆయన ఫిర్యాదు సమర్పించారు. ఇందులో ప్రధానంగా గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని ఆయన కోరారు. లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల్లో పీసా గ్రామసభ తీర్మానం లేకుండానే అక్రమంగా జి+3, జి+4 అంతస్తుల భవనాలు నిర్మించారని ప్రసాద్ తెలిపారు. చట్టవిరుద్ధ నిర్మాణాలకు పంచాయతీ అధికారులు ఇంటి నెంబర్లు కేటాయించడం, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం హాస్యాస్పదమని విమర్శించారు. ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ బడా బాబులు భవనాలు నిర్మిస్తే వారిని ప్రోత్సహిస్తున్న అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అంశాలపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం గిరిజనుల ఆవేదనకు కారణమని లావుడియా ప్రసాద్ నాయక్ తెలిపారు. గిరిజనుల రక్షణ కోసం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి 1/56, 1/70, పీసా చట్టం–1996, 2018 పంచాయతీరాజ్ వంటి చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆయన అన్నారు.

### ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి..

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాల అమలుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రజావాణి అధికారులకు కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌సి నం. ఆర్టిఐ/28/2025, తేదీ 22.04.2025 ప్రకారం పంచాయతీ కార్యదర్శి, పౌరసహాయ సమాచార అధికారి ఇచ్చిన నివేదికను ఉదహరించారు. విద్యానగర్ కాలనీ బఫర్ జోన్‌లో కూడా జి+4 భవనం నిర్మాణం జరుగుతోందని ఆరోపించారు. ఈ అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, విద్యార్థి భాగం రాష్ట్ర కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్, జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, బోడా మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తనయుడు శ్రీకాంత్ చేతులమీదుగా ప్రథమ బహుమతి ప్రదానోత్సవం



**దమ్మపేట, ఆగష్టు 25, ప్రజాజ్యోతి:** దమ్మపేట మండలం, పెద్దగొల్లగూడెం క్రీడా మైదానంలో దమ్మపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి ఫోటోగ్రాఫర్ల క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తరపున ఆయన తనయుడు శ్రీకాంత్ హాజరయ్యారు. మొదటి బహుమతి విజేతలుగా నిలిచిన దమ్మపేట టీమ్‌కి శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణను, గెలుపోటములను సమానంగా స్వీకరించే సహనాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఫోటోగ్రాఫర్లతో పాటు ప్రతి ఒక్కరూ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యంగా ఉండటానికి క్రీడలు చాలా అవసరమని సూచించారు. అలాగే, ఫోటోగ్రాఫర్లు ఒక వృత్తిపరంగానే కాక, సమాజానికి అందించే సేవలు ఎంతో విలువైనవని, వారి ఐక్యతతో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఫోటోగ్రాఫర్లు, స్థానిక నాయకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## "అయ్యా... నాకు న్యాయం చేయండి"

- **గట్ల శశిధర్ రెడ్డి దౌర్జన్యాలపై గిరిజన రైతు ఆవేదన**





**పాల్వంచ (రూరల్), ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** "పామాయిల్ గెలలు నరుకుతా... అడ్డు వస్తే నిన్ను నరుకుతా... లంబాడి లంజోడక" అంటూ మంత్రి పేరు చెప్పి గట్ల శశిధర్ రెడ్డి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పాల్వంచ మండలం ఇల్లందులపాడు తండాకు చెందిన గిరిజన రైతు అజ్మీరా బాలు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు ఇచ్చిన ఆయన, అక్కడి అధికారులకు తనకు జరుగుతున్న అన్యాయం పట్ల అంశాలను లేఖ ద్వారా ఫిర్యాదు ఇచ్చారు. అందులో ప్రధానంగా వ్యవసాయం చేసుకుంటున్న పోలంలో ఫ్లెక్సీలు కట్టి కొందరు రైతులకు అవమానం చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో 2021లో భూమి కొని, పామాయిల్ సాగు చేస్తున్నానని బాలు వివరించాడు. తనకు పాసుబుక్ ఉన్నా.., గట్ల శశిధర్ రెడ్డి ప్రోత్సాహంతో బద్ది నాగమణి, శ్రీశైలం పేరుతో "ఈ భూమి కోర్టు కేసులో ఉంది" అంటూ ఫ్లెక్సీలు పెట్టారని ఆరోపించాడు. ఈ భూమిపై కోర్టు తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా, గట్ల శశిధర్ రెడ్డి మంత్రి పేరు చెప్పి ఇంకా బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాలు తెలిపాడు. తహసీల్దారు విచారణలో రికార్డులు మార్చినట్టు నివేదిక ఉన్నా, ఇంకా తన పొలంలోకి దూకుడుగా వస్తున్నారని వాపోయాడు.

### "నేను గిరిజనుణ్ణి – నాకు రక్షణ కావాలి"

"నేను గిరిజనుణ్ణి. షెడ్యూల్ ప్రాంతంలో చట్టబద్ధంగా కొన్న భూమిలో కూడా రక్షణ లేకుండా పోతుంది. మంత్రి పేరు చెప్పి నన్ను బెదిరిస్తున్న శశిధర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. నాకు న్యాయం చేయాలి" అని కలెక్టర్‌ను అతను వేడుకున్నాడు. ఈ విషయంపై పాల్వంచ గ్రామీణ, పట్టణ పోలీసు స్టేషన్లలో బద్ది నాగమణి, శ్రీశైలం, గట్ల శశిధర్ రెడ్డి పై ఫిర్యాదు చేసినట్టు బాలు తెలిపాడు. అయితే ఈ ఘటనపై లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోత్ రమేష్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గూగులోత్ బద్రు నాయక్, ఎల్ఎస్ఓ రాష్ట్ర నాయకులు అజ్మీరాబాద్ వీరేందర్ నాయక్, కిషోర్ రాజు నాయక్, పృథ్వీ పవార్, పాండురంగపురం మాజీ సర్పంచ్ బిచ్చ నాయక్, పంతుల నాయక్‌తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో బాలు కుటుంబానికి మద్దతు తెలిపారు.

## ప్రజా సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వం

- **420 హామీలుగా మిగిలిన ఆరు గ్యారెంటీలు**
- **బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్**



**ములకలపల్లి, ఆగస్ట్ 25, ప్రజాజ్యోతి:** కాంగ్రేస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు గా మిగిలాయని బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గూగులోతు శంకర్ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. సీతారమప్రాజెక్టు నీళ్లను స్థానిక రైతులకు అందించాలన్నారు. ప్రాజెక్టు పనులకు లారీలు తిరగటంతో ధ్వసం అయిన పూసుగూడెం కొత్తూరు రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. సాగులో ఉన్న పొడుభూములకు హక్కుపత్రాలు అందజేసి కౌలు రైతులకు రైతు భరోసా ను అందజేయాలన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, గ్రామాలలో పారిశుధ్య పనులు, రోడ్లు, విధిలైట్లు, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహశీల్దార్ గన్యా కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ స్టేట్ కౌన్సిల్ సభ్యులు అనుముల శ్రీనివాస్, నాయకులు పూనెం నవీన్, అత్యం మణికంఠ సాయి, బానోతు మల్లేష్, చీకటి ప్రకాష్, అర్చన రంగారావు, తోట వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి శ్రీనివాస్, తేజావత్ పార్వతి, సుధారాణి, తులసి, సక్క, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం కల్చరల్, ఆగస్టు 25, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరాబాద్కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## భారీ వృక్షం నెలకొరిగి ట్రాఫిక్ జామ్

- **ఎస్ఐ చొరవతో తప్పిన తిప్పలు**



**ములకలపల్లి, ఆగస్టు 25, ప్రజాజ్యోతి:** గంగారం అటవీ ప్రాంతంలో పాల్వంచ దమ్మపేట ప్రధాన రహదారి పై సోమవారం ఓ భారీ వృక్షం అకస్మాత్తుగా నెలకొరిగింది. వృక్షం రోడ్డును పూర్తిగా నిర్బంధించడంతో రెండు వైపులా వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మధుప్రసాద్, తన సిబ్బందితో కలిసి తక్షణమే ఘటనాస్థలికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో రహదారిపై నుంచి వృక్షాన్ని తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. సమయోచితంగా స్పందించిన ఎస్ఐ మధుప్రసాద్‌కు ప్రయాణికులు మరియు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## తామర పూలు కోసేందుకు చెరువు లోకి దిగిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి



**దమ్మపేట, ఆగష్టు 25, ప్రజా జ్యోతి:** దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని, మందలపల్లి గ్రామంలో ఉన్నటువంటి చింతల చెరువులో తామరపూలు కోసం చెరువులోకి దిగిన వ్యక్తి మృతి చెందిన ఘటనపై తంగిరాల ఉమామహేశ్వరరావు ఇచ్చిన పిర్యాదు ఆధారముగా Cr.No:208/2025 u/s 194 కేసు నమోదు అయ్యింది. దమ్మపేట పోలీస్ వారు అందించిన వివరాల ప్రకారం మధ్యన్నపువారిగూడెంకు గ్రామంకు చెందిన మృతుడు పాచిగొల్ల ప్రవీణ్ ది. 25.08.2025 న తన స్నేహితులు మొండితోక కృష్ణ, ప్రవీణ్, చిలకా సత్తిబాబుతో కలిసి తామర పూలు కోసేందుకు చింతల చెరువులోనికి దిగి లోతు అంచనా వేయలేక, ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగి చనిపోయాడు. ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు చెరువులోని మృతదేహాన్ని బయటకు తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి - బీఎంఎస్ డిమాండ్

**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా హైపవర్ కమిటీ వేతనాలను అమలు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ డిమాండ్ చేసింది. దేశవ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం రైటర్ బస్తీ సివిల్ ఆఫీసు వద్ద జరిగిన సమావేశంలో కొన్ని డిమాండ్లను ఆ సంఘ నేతలు ప్రకటించారు .

**››› తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీ..**

సభలో మాట్లాడిన ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ, "గత 12 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను సవరించకపోవడం వలన కాంట్రాక్టు



కార్మికులు రోజుకు కేవలం రూ.580కే పరిమితమవుతున్నారు. దీని వలన కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**››› రూ.25,000 కనీస వేతనం – బోనస్‌లు తప్పనిసరి..**

కోల్ ఇండియాలో అమలవుతున్నట్లే, సింగరేణిలో కూడా హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని, ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి నెలకు కనీసం రూ.25,000 కంటే తక్కువ కాకుండా వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదనంగా, లాభాల వాటా బోనస్, పిఎల్ఆర్ బోనస్ తప్పనిసరిగా చెల్లించాలని కోరారు. గత సంవత్సరం పిఎల్ఆర్ బోనస్ అమలులో బీఎంఎస్ జాతీయ నాయకుడు కొత్త కాపు లక్ష్మారెడ్డి కృషిని గుర్తుచేశారు.

**››› వైద్యం, సెలవులు, క్వార్టర్స్ అవసరం..**

కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు ఈఎస్ఐ ఆసుపత్రి సేవలు తక్షణమే అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వార్షిక సెలవులు, క్వార్టర్స్ సదుపాయం కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. సెప్టెంబర్ 12న మహాధర్నా కాంట్రాక్టు కార్మికుల హక్కులపై దాడులు జరిగితే బీఎంఎస్ ఎప్పటికీ ఊరుకోదని పి. మాధవ నాయక్ స్పష్టం చేశారు. దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా వచ్చే సెప్టెంబర్ 12న సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు జరిగే మహాధర్నాలో కాంట్రాక్టు కార్మికులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## యూరియా కోసం బీఆర్ఎస్ నిరసన



**ములకలపల్లి, ఆగస్టు 25, ప్రజాజ్యోతి:** రైతులకు సరిపడా యూరియా అందించాలని సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సున్నం నాగమణి, మాజీ ఎంపిపి మట్ల నాగమణి పాల్గొని మాట్లాడారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనిసం యూరియాను అందించే స్థితిలో లేదన్నారు. యూరియా కోసం రైతులు అధికారుల కాళ్ళు పట్టుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు. రైతులు మహిళలు, నిరుద్యోగులు విద్యార్థులు కలిసి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక వ్యవసాయ అధికారికి అందజేసారు. ఈ కార్యక్రమంలో శనగపాటి సీతారాములు, తాండ్ర రాంబాబు, తుర్రం శ్రీను, బండి కొమరయ్య, పుష్పాల చందర్ రావు, సున్నం బాబురావు, సాయిని సుబ్బారావు, నున్న నవీన్, నున్న సుమన్, భరత రాంబాబు, పూరేటి నర్సింహారావు, సూరం పుల్లారావు, పుప్పాల గోపి, కుంజా వెంకటేష్, తానం కృష్ణ, గడ్డం బాబురావు, సున్నం రాజు, కుంజా సూర్యనారాయణ, మీడియం బాబురావు, బజ్జూరి కృష్ణ, ఊర పెద్ది వెంకన్న, పుష్పాల సాయి, గోలముడి బాలకృష్ణ, గూడపాటి సురేష్, కాకటి భాస్కర్, తమ్మిశెట్టి శ్రీను, కాంపాటి షోందు, పత్తి బిక్షం, యేసుపాక వెంకటేశ్వర్లు, కొట్టే శేషు తదితరులు.

## నమ్మించి రైతును నట్టేటముంచారు

- ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం.. జల్లిపల్లి శ్రీ రామమూర్తి , వెంకన్న బాబు.. బిఆర్ఎస్ నాయకులు



**అశ్వారావుపేట, ఆగస్టు 25, ప్రజాజ్యోతి:** ఎన్నికల సమయంలో రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు వారిని నమ్మించి నట్టేటముంచారని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు ఆధ్వర్యంలో రైతులకు సరిపడా యూరియా అందించాలని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం వద్ద బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి కష్టాలను చూసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చెలించటం లేదన్నారు. రైతులకు అవసరమైన ఎరువుల విషయంలో కనీసం ముందు చూపు లేకుండా ప్రభుత్వం ఉందని గత ప్రభుత్వంలో లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు ఎదురవుతున్నాయో వారే ఆలోచించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, వగ్గేల పూజ, మాజీ వైస్ ఎంపీపీ ఫణీంద్ర, మందపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు నారం రాజశేఖర్, సోమిని శివశంకర ప్రసాద్, మోటూరి మోహన్, సంగీతం వీర్రాజు, వెంకటస్వామి పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి మండలంలో 29, 30 తేదీల్లో పాఠశాల స్థాయి క్రీడా పోటీలు




**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** 2025 సంవత్సరానికి సంబంధించి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 29, 30 తేదీలలో అన్నపురెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ తెలిపారు. సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం జరిపి నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. సమావేశంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన అన్నపురెడ్డిపల్లి కెజిబివి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు చంద్రకళకు నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు వెంకటేశ్వరరావు, బాలరాజు, చైతన్య, భాస్కర్, శంకర్ మహదేవన్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకటమ్మ, జనపయ్య, శ్రీదేవి, మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కృష్ణారావు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులతోనే పూజలు చేద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

- ఉద్యోగులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతో పూజలు చేయాలని డైరెక్టర్ గౌతమ్ పొట్రు విజ్ఞప్తి
- హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ప్రతిమల పంపిణీ
- పూర్వీకుల సాంప్రదాయాన్ని కొనసాగించే దిశగా మట్టి వినాయకాల ప్రాముఖ్యత
- కార్యక్రమంలో పాల్గొన్న జీఎం మార్కెటింగ్ టి. శ్రీనివాస్, ఉద్యోగులు



**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు మట్టి వినాయక ప్రతిమలతోనే పూజలు నిర్వహించాలని సింగరేణి డైరెక్టర్ (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ & వెల్ఫేర్) గౌతమ్ పొట్రు విజ్ఞప్తి చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఆయన మట్టి వినాయక విగ్రహాలను ఉద్యోగులకు, అధికారులకు పంపిణీ చేశారు. పర్యావరణహిత వినాయక చవితి సింగరేణి సంస్థ పర్యావరణహిత మైనింగ్‌కు మారుపేరుగా నిలుస్తోందని, అదే విధంగా వినాయక చవితి పండుగను కూడా పర్యావరణహితంగా జరుపుకోవాలని సంస్థ తరపున ప్రతిఏడాది మట్టి విగ్రహాలు అందజేస్తున్నామని ఆయన వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన విగ్రహాలు నిమజ్జనం అనంతరం చెరువులు, జలాశయాల్లో జల కాలుష్యానికి కారణమవుతున్నాయని గౌతమ్ పొట్రు పేర్కొన్నారు. ఈ సమస్యను నివారించేందుకు మట్టి వినాయకాలతోనే పూజలు జరుపుకోవడం శ్రేయస్కరమని, తద్వారా మన పూర్వీకుల సంప్రదాయాన్ని కొనసాగించగలమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎం మార్కెటింగ్ టి. శ్రీనివాస్, సింగరేణి భవన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి నిప్పు పెట్టడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం





**టేకులపల్లి, ఆగష్టు25, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం పెట్రాంచెలక గ్రామానికి చెందిన ఈసం రఘుపతి తన ఇంటికి సోమవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని బాధితులు తెలిపాడు. అగ్నికి పల్సర్ బైక్, కూలర్, ఫ్యాన్, వ్యవసాయానికి సంబంధించిన టర్పాలిన్ పట్టాలు, 2 మంచాలు, అగ్రికల్చర్ ఇంజన్, ఎడ్ల బండి, ఎడ్ల తాళ్లు, బెడ్ షీట్లు, బట్టలు, నిత్యవసర సరుకులు 3 లక్షల రూపాయల అగ్నికి ఆహుతి అయి పూర్తిగా దగ్ధం అయ్యాయి అని బాధితులు తెలిపాడు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయగలరని బాధితుడు వేడుకుంటున్నాడు. పోలీస్ శాఖ నిందితులను కనిపెట్టి వారిని కఠినంగా శిక్షించాలని బాధితులు కోరుకుంటున్నాడు.

# సెప్టెంబర్ 6న ఘనంగా గణేష్ నిమజ్జనం

- 27న ప్రారంభమై, 6న నిమజ్జనంతో ముగింపు
- 50 ఏళ్ల సంప్రదాయంగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు
- మండపాలకు ఉచిత విద్యుత్ - దుర్వినియోగం వద్దన్న కమిటీ
- మైక్ ఫీజు మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరిన నిర్వాహకులు
- ప్రకాశం స్టేడియం నుంచి శోభా యాత్ర – స్వాగత వేదిక సూపర్ బజార్ వద్ద
- మద్యం, గంజాయి నుంచి దూరంగా ఉండాలని యువతకు సూచన
- మండపాలకు ఉచిత పూజా ద్రవ్యాల పంపిణీ
- మీడియా సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ వెల్లడి



**కొత్తగూడెం, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి):** ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే గణేష్ ఉత్సవాలు ఈనెల 27న ప్రారంభమై, వచ్చే నెల 6న నిమజ్జనంతో ముగుస్తాయని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని భజన మందిరం సమీపంలోని వివేకానంద హైస్కూల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. 50 ఏళ్లుగా వైభవంగా ఉత్సవాలు హైదరాబాద్ తరువాత ఆ స్థాయిలో ఒక్క కొత్తగూడెంలోనే గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, గత 50 ఏళ్లుగా ఈ సంప్రదాయం కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సౌకర్యాలకు కృతజ్ఞతలు రాష్ట్రప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందించడం హర్షణీయమని, అయితే దుర్వినియోగం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. అలాగే మైక్ పెర్మిషన్ ఫీజు రూ.1500 ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను కోరారు. నిమజ్జనం కోసం స్పష్టమైన మార్గదర్శకాలు సెప్టెంబర్ 6న గణేష్ విగ్రహాలను సాయంత్రం 4 గంటలకు ప్రకాశం స్టేడియం వద్దకు తీసుకురావాలని, అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించిన తరువాత శోభా యాత్రగా సూపర్ బజార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదికకు చేరుకోవాలని ఆయన వివరించారు. పోలీసులు సూచనలు పాటిస్తూ మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ యువత భక్తి భావంతో పాల్గొనాలని సూచించారు. ఉచిత పూజా ద్రవ్యాల పంపిణీ మండపాలకు బ్యానర్లు, జెండాలు, పూజా ద్రవ్యాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు కమిటీ ప్రకటించింది. సమావేశంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవాధ్యక్షులు కొదమ సింహం పాండురంగాచార్యులు, పలివేల సాంబశివరావు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ ప్రధాన కార్యదర్శి గడదేశి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షులు మెరుగు చింటేశ్వరరావు, కోశాధికారి వందనపు శ్రీధర్, ప్రచార కార్యదర్శి గుమలాపురం సత్యనారాయణ, కొల్లు పద్మ, సాగర్, సందీప్, పులిగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి మండలంలో యూరియా కొరతపై బిఆర్ఎస్ ధర్నా



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై రైతు వేదిక ఎదుట ధర్నా నిర్వహించి, ఏఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు సున్నం లలితా ప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలోని ప్రతి రైతుకు తగిన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భారత రాంబాబు, మాజీ సర్పంచులు, వైస్ సర్పంచులు వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చల్లా రాంబాబు, కృష్ణ, నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ & ఇగ్నైట్ కార్యక్రమం గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిదాయక వేదిక - - - ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,ఆగష్టు 25, ప్రజాజ్యోతి:** అశ్వారావుపేట నియోజకవర్గంలో శ్రీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవతో ఇన్స్పైర్ & ఇగ్నైట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ రోజు దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య మోడల్ స్కూల్ మండల కేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన మోటివేషన్ స్పీకర్లు విద్యార్థులకు చదువులో విజయం సాధించేందుకు అవసరమైన సూచనలు అందించారు. సమయాన్ని వృథా చేయకుండా వినియోగించుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, పట్టుదలతో కృషి చేయడం, జీవిత లక్ష్యాలను సాధించేందుకు నిరంతర శ్రమ అవసరం అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి కూడా ప్రతిభావంతులు తయారు చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు పట్టుదలతో ముందుకు సాగితే డాక్టర్లు, ఇంజనీర్లు, కలెక్టర్లు కావడం సాధ్యమేనని భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని పూర్తి దాయక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల కళాశాలల అధ్యాపకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్ రంజిత్ దాసరి ,శ్రీరామ్,సుధాకర్ ,ట్రైనర్స్ సంపత్,శ్రావణ్ , సురేంద్ర,అయ్యప్ప ,జైపాల్,నవీన్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఆంక్షలు,కొరత లేకుండా యూరియ,ఎరువులు సరఫరా చేయాలి

- దమ్మపేట మండల బిఆర్ఎస్ పార్టీ డిమాండ్
- మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందేసిన బిఆర్ఎస్ నాయకులు



**దమ్మపేట,ఆగష్టు 25, ప్రజాజ్యోతి:** దమ్మపేట మండల కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతులకు యూరియ కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా యూరియ, ఎరువులు కొరత లెకండా చుడాలని కాంగ్రెస్ ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యవసాయశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి, వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది,ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత వల్ల రైతులు తమ పంటలకు ఎరువులు దొరక్క తీవ్ర ఆందోళనలో ఉన్నారని,రైతు భవిష్యత్తు దెబ్బతింటున్నా,పంటలు ఎండిపోతున్నా,కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏ చర్యలు తీసుకోవడం లేదని ,ఈ యూరియా కొరతకు పూర్తి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన, నిర్లక్ష్యం, రైతుల పట్ల నిర్లిప్త వైఖరి అని ,గత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సరైన సమయానికి ఎరువులు అందించి ఏలోటు రాకుండా చూసుకున్నారని గుర్తు చేసారు, రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా నిరంతరాయంగా,పారద ర్శకంగా, బ్లాక్ మార్కెట్ లేకుండా,ఎటువంటి ఆంక్షలు లేకుండా, రైతులకు యూరియ బస్తాల పరిమితి విధించకుండా రైతుకు నిజమైన ధరకు అందించాలని డిమాండ్ చేసారు.అలాగే యూరియ సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించకపోవటం వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ప్రత్యేక పరిహారం అందించాలని డిమాండ్ చేసినారు,భవిష్యత్తులో యూరియ కొరత రాకుండా ప్రత్యేక ప్రణాళికతో నిల్వలు వుండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డా రమేష్, నియోజకవర్గ నాయకులు సోయం విరభద్రం,పార్టీ రైతు సంఘం అధ్యక్షులు అంకత ఉమ మహేశ్వరావు,పార్టీ నాయకపోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాస రావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల SC సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య, మండల నాయకులు చీకటి రామయ్య,మోరంపూడి రత్నజీ, బేతిని నాగేశ్వరావు, చీపు వెంకటేశ్వరావు,అబ్దుల్ జిన్న, మాజీ ఎంపీటీసీ కాసిన శ్రీనివాసరావు, వల్లెపు నాగేశ్వరావు ,పాకనాటి శ్రీనివాసరావు, మద్దెల పుల్లారావు,పాస్యం ప్రసాద్, లాలు, మాదాసు సుదర్శన రావు, గుత్తి శ్రీనివాసరావు, రూప రాంబాబు, దండి లక్ష్మీనారాయణ, మిచ్చేర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందించాలి

- బిఆర్ఎస్ పార్టీ తరపున వ్యవసాయ అధికారికి వినతి పత్రాన్ని అందించిన మండల బిఆర్ఎస్ నాయకులు

**చంద్రుగొండ ,ఆగస్టు 25 (ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ బి ఆర్ ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారి పిలుపు మేరకు మరియు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మెచ్చా నాగేశ్వరావు గారి సూచనలు తొ రాష్ట్రం లొ రైతులకు యూరియా కొరత మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలుపుతూ రైతు వేదిక వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లొ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు ప్రధాన కార్యదర్శి సంగోండి రాఘవులు గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు సీనియర్ రైతు సంగం నాయకులు నరుకుల్ల వెంకటనారాయణ జిల్లా నాయకులు మేడ మోహనరావు చీదేళ్ల పవన్ కుమార్ భూపతి రమేష్ జిల్లా యువజన విభాగం బడికల శ్రవణ్ కుమార్ మండల నాయకులు కేలోత్ శ్రీను బీరకాయల వెంకటేశ్వర్లు యూత్ నాయకులు సయ్యద్ యాకుబ్ మల్లెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# యువత మత్తు పదార్థాలకు బానిక కావద్దు : ఎస్ ఐ సోమేశ్వర్



**అశ్వాపల్లి. ఆగస్టు25, (ప్రజాజ్యోతి):** బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిక కావద్దని అశ్వాపల్లి ఎస్ఐ సోమేశ్వర్ సూచించారు. జిల్లా ఎస్పి ఆదేశాలు, డిఎస్పి, సీఐ సూచనల మేరకు సోమవారం స్థానిక స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు, గంజాయికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు. శ్రీనివాస్ ప్రజలు పాల్గొన్నారు.

# MLA ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

- పోకలగూడెం గ్రామ సమస్యలను వివరించిన కాంగ్రెస్ నాయకులు
- డ్రైన్ సీసీ రోడ్డు మంజూరు చేయాలని వినతి
- సానుకూలంగా స్పందించిన mla



**చంద్రుగొండ ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట mla జారే ఆదినారాయణను చంద్రుగొండ మండలంలోని పోకలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం అయిన క్యాంప్ ఆఫీస్ లో కలిశారు.ఈ సందర్భంగా వారు పోకలగూడెం పంచాయతీ లో నెలకొన్న సమస్యలను వివరించారు.ప్రధానంగా గ్రామంలో సైడ్ డ్రైన్ బోడ శంకర్ ఇంటి నుండి పోకలగూడెం బస్ స్టాండ్ వరకు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అలాగే బస్టాండ్ నుండి బాల్యతండా వరకు r&b రోడ్, గ్రామం లో cc రోడ్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు.దీనికి mla జారే వెంటనే స్పందించి, r&b DE, PR ae ని , క్యాంప్ office కి పిలిపించి శాంక్షన్ orders ఇవ్వాలని అధికారులు కి mla ఆదినారాయణ కోరారు, ఈ పనులను అతి త్వరలో ప్రారంభం చేస్తామని అలాగే పంచాయతీ భవనం నిర్మాణం కు నిధులు మంజూరు చేయాలని కోరారు, ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు, మాజీ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షులు యాసం కాశీ విశ్వనాథ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాదె రామకృష్ణ, సాధుల మధు కలిశారు.

# నేడు విద్యుత్ అంతరాయం



**చర్ల, ఆగష్టు 25: (ప్రజా జ్యోతి ):** చర్ల విద్యుత్ వినియోగదారులకు మంగళవారం చర్ల టౌన్ లో, రైస్ పేట లింగాపురం పాడు . ఏరియాలలో 11 కేవీ లైను ఎల్ టి లైన్లలో అడ్డుగా వచ్చిన చెట్లు కొమ్మలు తొలగించడం కోసం లైన్ మెయింటెనెన్స్ కొరకు ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు చర్ల టౌన్ ఫీడర్ లో చర్ల గ్రామపంచాయతీ లింగాపురంపాడు రైస్ పేట ఏరియాలకు విద్యుత్తు నిలిపివేయబడుతుంది అని కావున వినియోగదారులు పై విషయములు గమనించి మాకు సహకరించవలసిందిగా కోరుచున్నాము అని చర్ల విద్యుత్ శాఖ అధికారి డి .వెంకటేశ్వర రావు ఏఈ తెలియచేసారు .

# ఉల్లాస్ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు శిక్షణ.

- ప్రతి ఒక్కరిని విద్యావంతులు చేయటమే లక్ష్యం ఎం.ఈ.ఓ



**జూలూరుపాడు, ఆగష్టు 25(ప్రజా జ్యోతి)** జూలూరుపాడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో సోమవారం ఉపాధ్యాయులకు ఉల్లాస్ అనే కార్యక్రమం ద్వారా శిక్షణను ఏర్పాటు చేశారు జిల్లా స్థాయి నుంచి ఇద్దరు రిసోర్స్ పర్సన్ లను ఈ శిక్షణ కార్యక్రమానికి ఉపయోగించుకున్నట్లు ఆయన చెప్పారు ప్రతి గ్రామంలో చదువు రాని వారికి చదువు నేర్పించడమే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు గ్రామంలో ఉన్న వివో లను సమన్వయం చేసుకొని ఆ గ్రామంలోని విద్య రాని వారందరికీ విద్య నేర్పించే విధంగా ప్రణాళికలు ఉంటాయని అన్నారు 100% అక్షరాస్యులుగా ఉల్లాస లక్ష్యమని అన్నారు మండల వ్యాప్తంగా ఉన్న 24 గ్రామ పంచాయతీలకు సంబంధించి విలేజ్ ఆర్గనైజేషన్లతో సమన్వయం ఏర్పాటు చేసుకుంటారని చెప్పారు.

# రైతులందరికీ యూరియా సరఫరా చేయాలి



**టేకులపల్లి,ఆగష్టు25,(ప్రజా జ్యోతి):** మండలంలోని రైతులకు యూరియాను సకాలంలో సబ్ సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు అందజేయాలని టేకులపల్లి మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్,ప్రధాన కార్యదర్శి బోడా బాలునాయక్ అన్నారు. టేకులపల్లి మండంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఏవో అన్నపూర్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతలకు యూరియాను అందించాలేక పోతున్నారని విమర్శించారు. ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వలన యూరియా సరఫరా సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోడ్డుపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో బానోత్ రామానాయక్, జాలాది అప్పారావు, బర్మావత్ శివకృష్ణ, భీమల సత్యనారాయణ, రేణుక పాల్గొన్నారు.

# నాయకుల కాలనీలో ఆరోగ్య శిబిరం



**చర్ల, ఆగష్టు 25: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకుల కాలనీలో ఆరోగ్య శిబిరం నిర్వహించటం జరిగినది. ఈ ఆరోగ్య శిబిరంలో ముప్పై ఎనిమిది మంది చిరు వ్యాధులకు వైద్యం అందుకోవడం జరిగింది.అనంతరం ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి అనారోగ్యం తో బాధపడుతున్న విద్యార్థులకు వైద్యం అందించటం జరిగినది.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్ని వైద్య సేవలు ముఖ్యమైన టెస్ట్ లు అందుబాటులో ఉన్నాయి అని కనుక అందరు ఈ సేవలు వినియోగించుకోవాలని తెలియ జేశారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కనుక జాగర్త వహించాలని తెలియజేశారు. త్రాగునీటిని వేడిచేసి త్రాగటం మంచిది అని తెలియజేశారు.ఆహార పదార్థాల మీద మూతలు ఉంచాలి బయట చిరుతిండ్లు తినకపోవడం మంచిది అని తెలియజేశారు.ఫ్రైడే డ్రై డే అందరు పాటించాలి అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్ ,మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ తులసి, హెల్త్ అసిస్టెంట్ స్వరూప పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన

**గుండాల ప్రజా జ్యోతి 26** పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నేడు గుండాల మండలంలో పర్యటించనున్నారు మంగళవారం గుండాల మండలంలోని పలు గ్రామాలలో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు కుండాల మండలంలోని తామరతోగు వెంకటాపురం సాయన్నపల్లి గుండాల చెట్టుపల్లి నాగారం నడిమిగూడెం మామ కన్ను గ్రామాలలో సిసి రోడ్లు ప్రారంభించడంతోపాటు బీటీ రోడ్లను శంకుస్థాపన చేయనున్నారు గుండాల రైతు వేదిక వద్ద నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు

# యూరియా కొరత లేకుండా రైతులకు సరఫరా చేయాలి

- -బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకుల ధర్నా, ఏవోకు వినతి



**బూర్గంపహాడ్, ఆగష్టు 25 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపుమేరకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సోమవారం యూరియా కొరత లేకుండా రైతులందరికీ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి శంకర్కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత నెలకొందని, దీంతో రైతులు సకాలంలో యూరియా అందక వేసిన పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన చెందుతున్నారన్నారు. రైతుపక్షపాతి అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా, ఎరువులు అందించే విషయంలో ఘోరంగా విఫలమైందన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించాలని, లేనిపక్షంలో మున్ముందు ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఐటీసీ అధ్యక్షుడు సానికొమ్ము శంకర్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, యూత్, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులతో పాటు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికుడు ఈస ల ప్రభాకర్ కుటుంబానికి ఐఎఫ్టియు ఆర్థిక సహాయం



**టేకులపల్లి,ఆగష్టు25,(ప్రజాజ్యోతి):** ఇంటి పైకప్పు కూలి ప్రమాదవశాత్తు మరణించిన ఈసల ప్రభాకర్ మృతి చెందాడు. ఆ కుటుంబానికి ఉడత భక్తిగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్టియు నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఐఎఫ్టియు నాయకులు ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఐఎఫ్టియు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు )మండల కార్యదర్శి కానుగుల వెంకన్న కార్యక్రమంలో పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సంఘటితంగా తమ సమస్యల కోసం పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు కామ్రేడ్ ఈసాల ప్రభాకర్ మరణం భవన నిర్మాణ కార్మిక సంఘానికి వారి కుటుంబానికి తీవ్రమైన లోటని అన్నారు . ప్రభాకర్ కు సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భవన నిర్మాణ కార్మి కులు ఐక్యంగాతమ సంఘ అభివృద్ధి కోసం సభ్యులకు ఏ ఆపద వచ్చినా మేము ఉన్నామని ధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకొని సంఘ అభివృద్ధి కోసం పాటు పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మెండు వినోద్,కొట్టెం వంశీ ఎర్రయ్య,ఊకె ప్రసాద్,దేగటి క్రాంతి కుమార్ మెండు రవీందర్,శేఖర్,జక్కుల వెంకన్న,పెనక సత్యనారాయణ,ఐఎఫ్టియు టేకులపల్లి ఏరియా ఉపాధ్యక్షులు దేగటి లాలయ్య శోభన్.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరుబాట యాత్ర ప్రారంభం



**చర్ల, ఆగస్టు 25:(ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రంలో విద్యార్థి పోరు బాట యాత్రను సోమవారం పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన విద్యార్థి పోరాట యాత్ర ప్రభుత్వ పాఠశాల, గిరిజన బాలికల వసతి గృహం, బాలుర ఆశ్రమ పాఠశాలలను జీబ్ జాత బృందం సందర్శించింది. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో పి డి యస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేత మునిగెలా శివ ప్రశాంత్ అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ విద్యా సంక్షేమాన్ని మరిచి తన రాజకీయ మైలేజ్ మార్క్ కోసమే కొత్త విద్యా విధాన రూపకల్పన చేశారని అందులో భాగంగానే న్యూ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్పోర్ట్స్ యూనివర్సిటీ,స్కిల్ యూనివర్సిటీల పేరుతో ఒక్కొక్క పాఠశాలకు 200 కోట్లు కేటాయించామని రెండేళ్లు అయినా ఒక్క పునాదిరాయి కూడా వేయలేదని వారు విమర్శించారు. రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటు పేరుతో రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేసి విద్యా కమిషన్ సూచించిన ఏ ఒక్క అంశాన్ని కూడా పరిష్కరించలేదని వారు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేకపోయినా, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని సూచించిన, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించిన ఏ ఒక్కటి కూడా పట్టించుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను సుమారు పది లక్షల మంది విద్యార్థులకు 8600 కోట్ల రూపాయలు బకాయిలు నేటికీ చెల్లించలేదు అని అన్నారు . రాష్ట్రంలో పాఠశాలలో మరుగుదొడ్ల సమస్యను విద్యార్థులు ఎదుర్కొంటున్నారని కంప్యూటర్లు లేని పాఠశాలలు అనేకం ఉన్నాయని, 5000 పాఠశాలలో నేటికీ టాయిలెట్ సౌకర్యం లేదని అన్నారు . ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మెనూ అమలు కావడం లేదని ప్రస్తుత ధర కనుగుణంగా మెనూ చార్జీలు రూపొందించ లేకపోవడం అదేవిధంగా విద్యార్థులకు అందించే ఆహారానికి తగిన ప్రాతిపదికన కిరాణా సప్లై లేదని వారు తెలిపారు. తక్షణమే నూతన గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పోరు బాట యాత్ర బృందం సభ్యులు బి.సాయి రామ్ చరణ్,శ్రావణి, విష్ణు,సంధ్య,భార్గవి,పవన్ కళ్యాణ్,లోకేష్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతతో.. రైతులకు తప్పని తిప్పలు



**ఆళ్ళపల్లి ఆగస్టు 25,ప్రజాజ్యోతి** వ్యవసాయ సీజన్కావడం తో రైతులను తాజాగా యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రకృతి అనుకూలిస్తుందని భావించిన రైతులు పంటల సాగుపై ఆశలు పెంచుకున్నారు. వ్యవసాయాన్ని నమ్ముకున్న వారికి. యూరియా కొరత వల్ల మండలలోని రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యూరియా కొరత కారణంగా తిప్పలు పడుతున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు రైతుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని. రైతుకి సరిపడే యూరియా కట్టలు ఇచ్చే విధంగా త్వరగా చూపాలని రైతులు కోరుతున్నారు. సొసైటీలో ముందు ఎండలో క్యూ లైన్లలో నిలబడలేక వారు ఉండే క్యూ లైన్ లో చెప్పుల మధ్యలో వారికి సంబంధించిన పత్రాలు పెట్టి చెట్టు నీడ కూర్చునే తీవ్రమైన ఇబ్బంది నెలకొంది. ఎప్పటికైనా పడుతున్న రైతుల గోసలను అర్థం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉన్నత అధికారులకు, ప్రజా ప్రతినిధులు సమస్యపై ముందడుగు వేసి రైతులకు యూరియా బస్తాలు అందే విధంగా చొరవ చూపాలని వారు కోరారు.

## ఐ.కె.పి ఎ.పి.ఎం. ను సన్మానించిన మండల కాంగ్రెస్ సభ్యులు.



**జూలూరుపాడు, ఆగష్టు 26(ప్రజా జ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మ ండ లానికి నూతనంగా బదిలీల్లో భాగంగా వచ్చిన ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వేములపల్లి రామకృష్ణ ను సోమవారం ఐకెపి కార్యాలయంలో కాంగ్రెస్ మహిళ నాయకులు గూగులోత్ ప్రియాంక శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ఐకెపి మహిళల సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు మహిళా మణులకు అందుబాటులో ఉండి సేవలను అందించాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో వెలుగు సిబ్బంది బండ్ల మధు, రామారావు ,ధారావత్ నాగేశ్వరరావు గుగులోత్ రాంబాబు రాములు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో నిబంధనలు అతిక్రమించవద్దు

- - సీఐ వెంకటేశ్వరరావు



**పినపాక, ఆగష్టు 25(ప్రజాజ్యోతి):** వినాయక చవితి పండుగ సందర్భంగా ఈ.బయ్యారం, కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వహకులు తప్పనిసరిగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలని సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పినపాక మండల పరిధిలో గల ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు కాపీ సమర్పించాలన్నారు. ప్రధాన రోడ్లల్లో వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. రహదారులను క్లియర్ గా ఉంచాలన్నారు. విద్యుత్ కనెక్షన్ సురక్షితంగా అమర్చాలని అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డీజే లకు ఎలాంటి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి సౌండ్ సిస్టం పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భద్రాచలంలో 'ఉల్లాస్' అక్షరాస్యత శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**భద్రాచలం ,ఆగష్టు 25,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ అక్షరాస్యత మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారిణి తోటమల్ల రమ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి రమ మాట్లాడుతూ, దేశంలో అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం 2022లో నవభారత్ సాక్షరత మిషన్ను ప్రారంభించిందని తెలిపారు. మన రాష్ట్రంలో ఈ అక్షరాస్యత కార్యక్రమం ఉల్లాస్ పేరుతో 2026–27 వరకు కొనసాగుతుందని చెప్పారు. భద్రాచలం మండలంలో 165 మంది వాలంటీర్లు 1650 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మారుస్తారని ఆమె పేర్కొన్నారు. ఈనెల 28వ తేదీన ఉదయం 9 గంటలకు కేజీబీవీలో జరిగే శిక్షణ కార్యక్రమానికి వాలంటీర్లు అందరూ తప్పకుండా హాజరు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు టీ. రామకృష్ణ, ఎస్. విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యం పేదలకు నిత్యావసరాలు పంపిణీ



**భద్రాచలం టౌన్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి ):** మదర్ థెరిస్సా 115వ జయంతిని పురస్కరించుకొని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలంలో పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. స్థానిక ఐటీడీఏ రోడ్డులోని రూపా స్కూల్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేద ప్రజలకు బియ్యం, వంటనూనె ప్యాకెట్లు, కందిపప్పు వంటి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. భాను ప్రసాద్, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల రాజా, ఎంఎసీపీ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, యువతరం పార్టీకి చెందిన వేణుగోపాల్ రెడ్డి, ఆంధ్రా జిల్లా అధ్యక్షులు రామారావుతో పాటు పలువురు ప్రముఖులు, సంఘ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేదలకు, దివ్యాంగులకు సహాయం చేయడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి తమ సంస్థకు సహాయ సహకారాలు అందిస్తే, మరింత ఎక్కువ మంది పేదలకు సహాయం చేయవచ్చని కోరారు. సమాజంలో ఉన్న పెద్దలు, సహాయం చేయగలిగిన వారు తమ వంతుగా ఈ సేవలకు సహకరించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాయల రాములు, మారం ఈశ్వర్ రెడ్డి, అప్పన్నదాస్ బాబు, భూక్యా కిషన్, కుంజా అర్జున్, తెల్లం వీరభద్రం, బర్ల జాన్ కుమార్, అప్పారావు, రాణి వంటి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ విడుదల చేయాలి



**బూర్గంపహాడ్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్ల సమస్యను పరిష్కరించి ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ ను విడుదల చేయాలని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నాయకోటి రాజు ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో డీటీ సమ్మయ్యకు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రెడ్యానాయక్, కార్యదర్శి బానోతు బాలాజీ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా నెల, రెండు నెలలు జీతం రాకపోతే కుటుంబపోషణ ఎంత ఇబ్బందిగా ఉంటుందో అందరికీ తెలిసిందేనని, ఐదు నెలలుగా కమీషన్ రాకపోవడంతో డీలర్లు అప్పుల పాలై దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్, జూలై, ఆగస్టు మూడు మాసాలకు కలిపి రేషన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఉదయం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు విధుల్లో ఉండి బియ్యం పంపిణీ చేశామని, తక్షణమే డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఐదు నెలల పెండింగ్ కమీషన్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆమరణదీక్షలు చేయడానికి కూడా వెనుకాడమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్, డీలర్లు వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీను, కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి చిప్పల వేలం పాట రద్దు



**భద్రాచలం టౌన్, ఆగష్టు 25(ప్రజాజ్యోతి )** జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న సాయి బాబా మందిరములో ఇటీవల జరిగిన కొబ్బరి చిప్పల వేలంపాటపై పలు విమర్శలు వచ్చిన దృష్ట్యా ఆలయ చైర్మన్ స్పందించి అట్టి వేలం పాటను రద్దు పరుస్తూ కొత్తగా ఆగష్టు 30శనివారం సాయంత్రం ఐదు గంటలకు బహిరంగ వేలం పాటను ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తికల పాటదారులు ఎవరైనా భద్రాచలం షిరిడి సాయిబాబా సేవాసమితి పేరుపై 40 వేల రూపాయలు డిపాజిట్ ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియ భద్రాచలం శాఖలో డిడి తీసి ఆలయ షరతులకు లోబడి పాటలో పాల్గొన గలరని,శనివారం ఉదయం 10 గంటల లోపు అట్టి దరఖాస్తును ఆలయంలో సమర్పించి అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు వేలంపాటలో పాల్గొనగలరుని ఆలయ చైర్మన్ ఓ ప్రకటన లో తెలిపారు.ఏ కారణం చేతనైనాకొబ్బరి చిప్పల వేలంపాటను కొనసాగించుటకు,రద్దు పరచుటకు ఆలయ కమిటీదే తుది నిర్ణయమని అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం బిఆర్ఎస్ ధర్నా

- మండల వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేత



**చర్ల, ఆగష్టు 25: (ప్రజా జ్యోతి ):** చర్ల మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ముందు సోమవారం బిఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో యూరియా కొరతపై ధర్నా నిర్వహించి అనంతరం మండల వ్యవసాయ అధికారి ఏ .లావణ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెసు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెసు ప్రభుత్వం ముందు చూపు లేకపోవడం వల్ల యూరియా సరఫరా సక్రమంగా జరగక పోవడంతో రైతులు రోడ్డుపైకి రావలసిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు . పంటలు పండక పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు కనీసం యూరియా కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉంది అని అన్నారు .ఈ ప్రభుత్వం రైతు రుణ మాఫీ రైతులందకి చేయలేదు రైతు బంధు పూర్తిగా ఇవ్వలేదు రైతు భీమా లేదు అని నీళ్ళు లేక కరెంటు లేక అనేక సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు .గతంలో కెసిఆర్ తొమ్మిది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఏనాడు యూరియా కొరత ఇబ్బందులు లేవు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు సరిపడే యూరియా అందించాలని లేని ఎడల రేపు రాబోయే ఎన్నికల్లో రైతులు ఓటు ద్వారా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, తడికల బుల్లబ్బాయి, డివిజన్ యూత్ నాయకులు కాకి అనిల్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబత్తిని రాము, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు అంబోజీ సతీష్ కారం కన్నారావు, సాదిక్, కట్టం కన్నారావు, రత్నాల శ్రీరామ్మూర్తి, బట్ట కొమరయ్య, తడికల చంద్రశేఖ,ర్ సంత పూరి సతీష్, ఎడ్ల రామదాస్, గాదం శెట్టి కిషోర్, కుక్కడపు సాయి, గుమ్మల నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ యువతి పై అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- -ఆదివాసి సంక్షేమ పరిషత్



**భద్రాచలం టౌన్, ఆగష్టు 25,(ప్రజా జ్యోతి)** ఆదివాసి గుత్తి కోయ యువతి పై మత్తుమందు ఇచ్చి ఆమె స్పృహలో లేనివిధంగా చేసి పాసవికంగా ఆమెపై అత్యాచారం చేసిన దుండగులపై కఠినమైన చర్యలు చేపట్టాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు రేసు ఆదినారాయణమూర్తి జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర సంయుక్తంగా డిమాండ్ చేశారు.భద్రాచలం రాజుపేట కాలనీ పరిధిలో ఏర్పాటు అయిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూ దీనంతటికీ కారణం పోలీసుల నిర్లక్ష్యమే రాత్రిపూట సమయాలలో గంజాయి మత్తుకు అలవాటపడి రోడ్లమీద అర్ధరాత్రి దాకా గడుపుతున్న పోరంబోకు యువతపై చర్యలు తీసుకుపోకపోవడం వలనే ఎంత దారుణానికి పాలపడ్డారు అనేది స్పష్టమవుతుంది పొట్టకూటి కోసం పనులు వెతుక్కుంటూ చత్తీస్గడ్ నుంచి చర్ల ప్రాంతానికి వచ్చిన ఆదివాసీ గుత్తి కోయ యువతి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఆటో డ్రైవర్లు సామూహిక అత్యాచారం చేసినట్లుగా వస్తున్న వార్తలపై పోలీసు అధికారులు వేగవంతంగా విచారణ చేసి అందుకు సంబంధించిన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను విజ్ఞప్తి చేశారు. సమాజంలో మహిళల పై కామాంధుల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఈ దాడులు అరికట్టేందుకు నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. లైంగిక వేధింపులకు గురైన ఆదివాసి గుత్తి కోయ యువతి సంరక్షణ బాధ్యత పూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలని, ఆమెను వారి కుటుంబ సభ్యులకు చేరే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు..ఆదివాసి యువతి ఇంత దారుణానికి ఒడిగట్టిన నీచ నికృష్ట దుండగులను కాల్చి చంపాలని తక్షణమే జిల్లా ఎస్పీ భద్రాచలం నియోజకవర్గం రూట్ లో ఉన్నసిసి కెమెరాలను పరిశీలించే విధంగా చేసి అట్టి దుండగులను తత్వరిగా పట్టుకొని కస్టడీలో తీసుకునే విధంగా మండల పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆ యొక్క యువతికి న్యాయం జరిగే విధంగా చేకూర్చాలని ముక్తకంఠంతో నినందించా లేనీ పక్షాన ఆదివాసులతో రోడ్డెక్కి ధర్నాకు చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రేస్ తిరుపతిరావు కొర్స రామచంద్రయ్య కోరం మురళి చర్ల మండల ప్రధాన కార్యదర్శి శ్యామల గోవిందు తదితరులు

# విద్య కొరకు - విద్యార్థికి బరోసా

**ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా పేద విద్యార్థికి 25 వేలు ఆర్థిక సాయం**




**భద్రాచలం ఆగస్టు 25 ,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణం ఆదర్శనగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని గుండిపూడి ఛార్మిల భద్రాచల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో బైపిసి రెండవ సంవత్సరం చదువుతుంది. బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. గత కొంతకాలంగా తల్లిదండ్రుల యొక్క ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి యొక్క చదువు కష్టంగా మారడంతో పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా పేద విద్యార్థినికి 25000/–వేల రూపాయలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. అలాగే పేద విద్యార్థిని ఉద్దేశించి ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. విద్యుత్ తోనే విద్యార్థినికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్ష డాక్టర్ అవ్వాలనే ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. అలాగే పేద విద్యార్థిని చదువు కోసం 25000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన యస్ యల్ బి టి పెయింట్స్ యజమానులు సెట్టి. వేణు రాజ్, వి వి సూర్య తేజ లను అభినందించారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ పేద విద్యార్థినికి చదువుకోవాలని తపన ఆకాంక్ష ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో గత సంవత్సరం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని దత్తత తీసుకొని మొదటి సంవత్సరంలో చదువుకు సంబంధించిన 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. మొదటి సంవత్సరంలో విద్యార్థిని ఛార్మిల కు బై పి సి లో 440 మార్కులకు 415 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను చాటడం జరిగినది. అలాగే రెండవ సంవత్సరం కు కూడా ఆర్థిక సహాయం అందించాలని అడగగానే ముందుకు వచ్చివెంటనే స్పందించి యస్ యల్ బి టి పెయింట్స్ వారి సహకారంతో పేద విద్యార్థినికి 25000 వేల రూపాయలు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువు కోసం అందజేశామని తెలిపారు. విద్యార్థినికి డాక్టర్ అవ్వాలనే ఆకాంక్ష నెరవేరేవరకు విద్యార్థిని చదువు కోసం మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.పేద విద్యార్థిని చదువు కోసం అడగగానే స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన అలాగె యస్ యల్ బి టి పెయింట్స్ వారికి ట్రస్ట్ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్టి వేణు రాజ్, వి. వి సూర్య తేజ , అబ్దుల్ . ఓఫర్,వసుధ ఫౌండేషన్ నిర్వాహకులు రాజు ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, బాబాజీ , కోమటిరెడ్డి చైతన్య,.నాగరాజు బూరం నవీన్ , ఎడ్విన్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో ప్రజల సమస్యలకు పరిష్కారం

**ప్రజాజ్యోతి రిపోర్టర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్.** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ఆయన ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

గ్రీవెన్స్‌లో అందిన ఫిర్యాదులు

★ నిరుద్యోగికి ఉపాధి: అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామానికి చెందిన గుమ్మడి సాగర్ అనే నిరుద్యోగి, తనకు ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో అటెండర్ లేదా వాచ్‌మెన్ ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఎండార్స్ చేశారు.

★ గృహ జ్యోతి పథకం: చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన తలారి ముత్తయ్య, ప్రజాపాలన కార్యక్రమంలో గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే, ఇప్పటికీ తన ఇంటికి కరెంటు బిల్లు వస్తుందని, తనకు ఈ పథకం వర్తింపజేయాలని కోరారు. దీనిపై చంద్రుగొండ ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు.

★ అన్నపూర్ణ కార్డు: ఇల్లందు మండలం ఇందిరానగర్‌కు చెందిన మహమ్మద్ సాదిక్ భార్య గౌస్, తన భర్త పదేళ్ల క్రితం చనిపోయాడని, కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. తన తెల్ల రేషన్ కార్డును అన్నపూర్ణ కార్డుగా మార్చాలని ఆమె దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై జిల్లా పౌరసరఫరాల అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఎండార్స్ చేశారు.

★ కొత్త పశువుల భవనం: జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలో పాత పశువుల భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్త భవనం మంజూరు చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరారు. దీనిపై జిల్లా పశుసంవర్ధక అధికారికి ఎండార్స్ చేశారు.

★ టీసీల జారీ: చుంచుపల్లి తండాకు చెందిన బానోతు రమేష్ నాయక్, తన పిల్లలకు టీసీలు ఇవ్వడం లేదని లక్ష్మీదేవిపల్లి మండలం త్రివేణి పాఠశాలపై ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఎండార్స్ చేశారు.

★ గ్రామ సమస్యలు: బూర్గంపాడు మండలం చింతకుంట గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామానికి రోడ్డు, తాగునీరు, విద్యుత్ వసతులు లేవని, అంగన్వాడి కేంద్రం, పాఠశాల లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం డి సెక్షన్ అధికారికి ఎండార్స్ చేశారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణ సమస్యలపై బీజేపీ వినతిపత్రం

- – కుంజా ధర్మా తీవ్ర విమర్శలు



**భద్రాచలం టౌన్, ఆగష్టు 25(ప్రజాజ్యోతి )** భద్రాచలం పట్టణంలో ప్రాథమిక వసతుల సమస్యలు తీవ్రమయ్యాయని మండల భారతీయ జనతా పార్టీ తరపున మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్ నగర్ కాలనీ, కొత్త కాలనీ, ఏ యం సి కాలనీ వంటి ప్రాంతాల్లో డ్రైనేజీ సక్రమంగా లేక మురుగునీరు వీధుల్లో నిల్వ అవుతోందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అశోక్ నగర్ కాలనీలో 33 కేవీ విద్యుత్ లైన్ సమస్య వలన తరచూ విద్యుత్ అంతరాయం జరుగుతోందని, విద్యార్థులు, వృద్ధులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో భద్రాచలంలో పేదలకు 7,000 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశామని చెప్పినా, కనీసం 300 కూడా నిర్మించలేకపోయింది అని కాంట్రాక్టర్ల బిల్లుల నిరసనలతో,అవినీతి మయమైన పాలనతో ఈ ప్రభుత్వం పూర్తిగా చచ్చుబడిపోయిందని, క్షేత్ర స్థాయిలో ఒక్క పథకం కూడా అమలు చేయలేకపోయింది అని తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ నాయకులు ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు,వనమా వెంకన్న దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడ సుబ్బారావు, ముత్యాల చంద్రశేఖర్, గార్లపాటి శ్రీనివాస్, లంకా జాన్సీ, పాండురంగా చారి, శేరు శ్రీనువాసు , యువమోర్చ నాయకులు ములిశెట్టి నిఖిల్,అన్నెం సాయి లక్ష్మణ్, అన్నెం హరీష్,ఇజ్జడా గిరీష్. పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎమ్మార్వో కార్యాలయం శిథిలావస్థ

- కొత్త భవనం మంజూరుకు మాల మహానాడు డిమాండ్



**భద్రాచలం టౌన్ , ఆగస్టు 25(ప్రజాజ్యోతి )** వందేళ్ల క్రితం బ్రిటిష్ కాలం నాటి భద్రాచలం మండల రెవెన్యూ తసీల్దార్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుందని, తక్షణమే కొత్త భవనం నిర్మించాలని మాల మహానాడు డిమాండ్ చేసింది. మాల మహానాడు ముఖ్య నేతల సమావేశం సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ ఈ విషయంపై ప్రభుత్వాన్ని కోరారు. పెంకులతో నిర్మించిన ఈ పురాతన భవనం పూర్తిగా చెదలు పట్టి కూలిపోయే స్థితికి వచ్చిందని పౌల్ రాజ్ తెలిపారు. కార్యాలయంలోని ముఖ్యమైన ఫైళ్లు వర్షాలకు తడిసి, శిథిలాల కింద పడి పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు తమ కార్యకలాపాలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలు కూడా ఎప్పుడు కూలిపోతుందోనని భయపడుతున్నారని చెప్పారు. నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వివిధ అవసరాల కోసం కార్యాలయానికి వస్తుంటారని, వారి భద్రతకు ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు.నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలంలో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఒకేచోట ఉండేలా ఒక సమీకృత భవనాన్ని నిర్మించాలని మాల మహానాడు డిమాండ్ చేసింది. దీనికోసం ప్రభుత్వం ₹2 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ డిమాండ్ పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని పౌల్ రాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేగల వంశీ, దేగల శివ, మాచర్ల సురేష్, సాత్విక్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా స్టెరాయిడ్స్ పెయిన్ కిల్లర్స్ గుర్తించిన డాక్టర్లు .

- ఆర్ఎంపి స్థాయిలని మరిచి ఇంజక్షన్లు ఇస్తున్నారు.
- ఉన్నతాధికారులకు రిపోర్ట్.



**జూలూరుపాడు, ఆగస్టు 25(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేట్ క్లినిక్లను నడిపిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామీణ డాక్టర్లు మోతాదుకు మించి. గ్రామీణ వైద్యులు ఉపయోగించని మందులను సైతం రోగులకు ఇస్తున్నారనే చర్చ జరుగుతోంది ఈ క్రమంలో జిల్లా అధికారుల నుంచి గ్రామీణ వైద్యులకు హెచ్చరికలు కూడా జారీ చేసినప్పటికీ. గ్రామీణ వైద్యులలో ఎలాంటి మార్పు రావడం లేదు. హైడోస్ మందులు యాంటీబయాటిక్స్ వాడుతున్నారు అనే విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించారని ఆ విషయమై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన డాక్టర్లకు ఆదేశాలు రావడంతో డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం స్థానికంగా ఉన్న. ఆర్కే క్లినిక్ గాయత్రి క్లినిక్ లతోపాటు కుసుమ క్లినిక్. మూడు క్లినిక్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న మూడు ఆర్ఎంపి క్లినిక్లను తనిఖీ చేసామని తనిఖీలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా అర్హతకు మించి అధిక డోసులను రోగులకు విచ్చలవిడిగా ఇచ్చే విషయాన్ని గుర్తించామని గ్రామీణ వైద్యులు ఇచ్చే మందులు స్టెరాయిడ్స్, బ్రాండ్ స్పెక్ట్రమ్, యాంటీబయాటిక్స్, ఓరల్ హార్మోనల్ పిల్స్ వంటి మందులు వాడినట్లు గుర్తించామని అన్నారు .మూడు ఆర్.ఎం.పి క్లినిక్ లలో వాడిన మందులు. స్టెరాయిడ్స్ పెయిన్ కిల్లర్స్ ఓరల్ హార్మోనల్ పిల్స్ వాడకాన్ని ఉన్నతాధికారులకు నివేదిక ద్వారా సమర్పించామని తదుపరి చర్యలు ఉన్నతాధికారులు తీసుకుంటారని చెప్పారు.

# ఎంపీ కాలనీలో డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- - స్థానిక సమస్యలపై సిపిఎం సర్వే



**భద్రాచలం టౌన్, ఆగస్టు 25(ప్రజాజ్యోతి )** భద్రాచలం పట్టణం ఎంపి కాలనీ చివరి లైన్ లో సీసీ రోడ్డు డ్రైను నిర్మించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు.. సిపిఎం 19వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ కాలనీలో సమస్యలపై అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా 19 వ వార్డు కన్వీనర్ డి. సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎంపీ కాలనీ శివారు లైనులో సైడ్ డ్రైన్ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనేకసార్లు గ్రామపంచాయతీ అధికారులకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ డ్రైనేజి లు నిర్మాణం చేయడం లేదని అన్నారు. గ్రామ సభలో సైతం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఆ దరఖాస్తులు బుట్ట దాకలవుతున్నాయని ప్రజలు సిపిఎం బృందం ముందు వాపోయారు.. గ్రామ పంచాయతీ నిధుల నుండి ఎంపీ కాలనీలో సైడ్ డ్రైనేజీ, సిసి రోడ్లకు నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాస్, శాఖ కార్యదర్శి డి.రామకృష్ణ, సభ్యులు సత్య స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అత్యాచారం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్



**భద్రాచలం టౌన్, ఆగస్టు 25(ప్రజాజ్యోతి)** గిరిజన మహిళపై అత్యాచారం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు భద్రాచలం పట్టణ కమిటీ అధ్యక్షులు అర్జున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమాయక గిరిజన మహిళను కొంతమంది ఆటో డ్రైవర్లు కూల్ డ్రింక్ లో మత్తు కలిపి అత్యాచారం చేయడం చాలా దారుణమని, అత్యాచారం జరిపిన వ్యక్తులపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దాసరి శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, దేవరాజ్ ,పాపయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పై బీజేపీ ర్యాలీ

- మండల తాసిల్దార్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేత



**చర్ల , ఆగష్టు25:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి బీజేపీ శ్రేణులు జండాలు పట్టుకొని తహశీల్దారు కార్యాలయం వరకు పాదయాత్ర చేశారు.అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహశీల్దారు శ్రీనివాస్ కి మండల సమస్యల పై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్య వర్గ సభ్యులు గునూరీ రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల ను వెంటనే అమలు చేసి మహిళల కు నెలకు 2500 రు.ఇవ్వాలి అని అన్నారు .ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చూడాలి అని అన్నారు .వికలాంగులకు ఇచ్చే పెన్షన్ వెంటనే ఆరు వేలు పెంచాలి అని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హులను గుర్తించి అర్హులకు మంజూరు చేయాలని ఆయన కోరారు.రోజు రోజుకు పాడవుతున్న మండలంలోని రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలి అని అదేవిధంగా రెగ్యులర్ ఆర్ ఐ ని వెంటనే నియమించాలని అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా ఉపాధ్యక్షులు .బిజ్జం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫ హీమ్ సారియం ధర్మరాజు ప్రధాన కార్యదర్శి ఐర్పా సుబ్బారావు కార్యదర్శి శ్రీనివాసచారి బందా మధు చింతూరు విశ్వనాధ్ కుప్ప మాధవరావు మడకం సమ్మయ్య సంద్రు గొండా వెంకటేశ్వర్లు పర్శిక వినయ్ చింతూరు మోహన్ రావు వి. గంగారాజు మచ్చా వెంకటయ్య.తోట ముత్యాలమ్మ సందీప్. సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందజేయాలి




**ఇల్లందు, ఆగస్ట్ 25, ప్రజాజ్యోతి:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందజేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు స్థానిక గోవింద్ సెంటర్ లోని వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు రైతులు, పార్టీ శ్రేణులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు ఇల్లందు నియోజకవర్గంలో యూరియా కొరత విలయతాండవం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ వారికి రాజకీయాలే తప్ప రైతుల గోస పట్టదా అని ప్రశ్నించారు. నేడు యూరియా కోసం రైతన్నలు తెల్లవారు జాము నుండి చెప్పులు, ఆధార్ కార్డులు పెట్టి నిరీక్షించే పరిస్థితి వచ్చిందని, పట్టాదారు పాస్ పుస్తకాన్ని చూపిస్తేనే యూరియా అందిస్తున్నారని అది కూడా ఒక బస్తానే అని ఎద్దేవా చేశారు. యూరియా పంపిణీ విషయంలో కౌలు రైతులకు పూర్తిగా అన్యాయం చేశారని, కౌలు రైతుల దగ్గర పట్టాదారు పాసు పుస్తకం ఎక్కడ ఉంటుందని మరి వారికి యూరియా ఎలా లభిస్తుందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చే ముందు కౌలు రైతులకు రూ. 12వేల సహాయాన్ని అందిస్తానన్న ప్రభుత్వం కనీసం రెండు బస్తాల యూరియాను కూడా అందించలేని పరిస్థితిలో ఉందని ఆరోపించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడే యూరియా నిల్వలు డిమాండ్ కు తగ్గట్టుగా అందుబాటులో ఉంచారని, పదేళ్లలో లేని ఏరియా సమస్య కేవలం 20 నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఇల్లందు నియోజకవర్గంలో ఉన్న యూరియా కొరతపై అధికారులపై సమీక్ష సమావేశాలు ఎందుకు నిర్వహించడం లేదని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను యూరియా కేంద్రాల వద్ద పోలీసులతో పహారా పెట్టించి లాఠీచార్జిలతో రైతన్నను ఇబ్బందులను పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే ఆనాటి రోజులు తెస్తానన్నా రేవంత్ రెడ్డి మరల నిజంగా అలాంటి రోజులే తెచ్చి చూపించారని విమర్శించారు. తక్షణమే ఎరువుల కొరత నియంత్రణ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వ్యవసాయ శాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం రమేష్, దేవిలాల్ నాయక్, కృష్ణ ప్రసాద్, మండల, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యూత్, మహిళా, సోషల్ మీడియా విభాగ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళపై లైంగిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

- -బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు



**భద్రాచలం, ఆగస్టు 25,ప్రజా జ్యోతి :** ఆదివాసీ మహిళపై లైంగికదాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆదివాసీ మహిళ లైంగిక దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఏపీలోని చింతూరు మండలం గొల్లగుప్ప గ్రామానికి చెందిన మహిళ చత్తీస్ గఢ్ లోని బోదగూడెంలో తన పిన్ని ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కగా గిరిజన సోదరిపై జరిగిన అత్యాచారం సంఘటన తెలిసి తీవ్రంగా కలత చెందానని, అమాయక గిరిజన బాలికకు కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి దారుణంగా అత్యాచారం చేయడం మానవత్వం సిగ్గుపడే చర్యగా అభివర్ణించారు. ఈ ఘటనపై ప్రభుత్వాలు సాధారణ కేసుగా తీసుకోకుండా నేరస్తులెవరైనా, ఎంత పెద్ద వారైనా వారిని పట్టుకుని కఠిన చట్టాల కింద శిక్షించాలన్నారు. వారు జీవితాంతం జైలు పాలయ్యేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నేరస్తులను రక్షించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున రేగా డిమాండ్ చేశారు.

# గణేశ్ లైటింగ్.. ట్రెండింగ్

- భద్రాద్రి లో యూత్ పేరుతో బోర్డులు
- వినాయక మండపాల వద్ద ఏర్పాటు
- ప్రారంభమైన చవితి స్వాగత ఉత్సవాలు
- భద్రాద్రి లో రెండువందలకు పైగా గణేశ్ మండపాలు







ఏయ్ బిడ్డా ఇది మా అడ్డా అంటున్నారు.. భద్రాచలం పట్టణ వినాయక మండపాల యూత్ సభ్యులు. భద్రాచలంలో చవితి ఉత్సవాల్లో భద్రాద్రి కా మహారాజ్ ,యంగ్ బాయ్స్ ,పవర్ బాయ్స్ లతో పాటు భద్రాచలం పట్టణంలోని వినాయక నవరాత్రి మహోత్సవములు ప్రత్యేకతను సంతరించుకుంటూ వస్తున్నాయి . వినూత్నంగా లైటింగ్ బోర్డులు ఏర్పాటు చేసి, యూత్ పేరును సినిమాను తలపించేలా తీర్చిదిద్ది సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. దీంతో ఆ వీడియోలు ట్రెండింగ్ అవుతున్నాయి.

**భద్రాచలం ,ఆగస్ట్ 25,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలో ఈ సారి 200కు పైగా వినాయక మండపాలు ఏర్పాటు చేయనున్నారు. పోలీసులు సైతం వినాయకుల ఏర్పాటుకు ఆన్లైన్లో అనుమతి తీసుకో వాలని అవగాహన కల్పించారు.

### సోషల్ మీడియాలో వైరల్

భద్రాద్రి కా మహారాజ్ పేరును సినిమా పేరు తలపించేలా బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ను జతచేసి సోషల్ మీడియాలో వదులున్నారు. దీంతో ఆ వీడియోలు ఇంస్టాగ్రామ్ ,పేస్ బుక్ ,వాట్స్ అప్ లలో చక్కర్లు కొడుతున్నాయి.

### లైటింగ్ బోర్డులతో

ప్రస్తుతం పట్టణ వ్యాప్తంగా వినాయకులను ఏర్పాటు చేసే స్థలంలో ఇది మా యూత్ అడ్డా అనేలా యూత్ పేరుతో లైటింగ్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. బోర్డులు స్థాపించే సమయంలో బాణాసంచా కాలుస్తూ..జిల్లాలో ఎక్కడ లేని విధంగా భద్రాచలంలో సంబురాలు జరుపుకుంటున్నారు.

### ఘనంగా స్వాగత ఉత్సవాలు

వినాయక చవితి రెండు రోజుల మందే భద్రాచలం లో స్వాగత ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భారీ గణనాథులకు పురవీధుల గుండా డీజే సౌండ్లతో, యువకుల డాన్స్ లతో స్వాగతం పలుకుతున్నారు. ముందే ఉత్సవాలు ప్రారంభం కావడంతో ఊరేగింపును తిలకించడానికి భారీగా ప్రజలు తరలివస్తున్నారు.

### ప్రత్యేకంగా ఉండాలని: మల్లెల లోకేష్ కుమార్ ,యంగ్ బాయ్స్




మేము 22 ఏళ్లుగా వినాయకున్ని ఏర్పాటు చేస్తున్నాం. ప్రతీ సంవత్సరం నిమజ్జన ఉత్సవాల్లో భద్రాచలం ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ సారి స్వాగత ఉత్సవాలు కూడా ప్రత్యేకత సంతరించుకునేలా ఏర్పాట్లు చేశాం.

### భద్రాద్రి కా మహారాజ్ పేరు మారుమోగేలా:



కుప్పాల వంశీ తేజ

గత మూడు సంవత్సరాలుగా భద్రాద్రి కా మహారాజ్ పేరు మారుమోగేలా మా యూత్ ఆధ్వర్యంలో భారీగా నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుతాము . ఎస్ఈడీ స్క్రీన్లతో నిమజ్జనం ఘనంగా నిర్వహిస్తాం . ఈ సారి ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేస్తున్నాము . భద్రాద్రి కా మహారాజ్ పేరు జిల్లా వ్యాప్తంగా మారుమోగేలా ఏర్పాటు చేస్తున్నాము



# రేషన్ షాపుల బందుకు సిద్ధమైన రేషన్ డీలర్లు

- సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్త రేషన్ షాపుల బంద్
- 5 నెలల కమిషన్ రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రేషన్ డీలర్లు
- గౌరవ వేతనం,కమిషన్ పెంపు కొరకు జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన రేషన్ డీలర్లు



**టేకులపల్లి,ఆగస్టు25, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావుకు సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్ర వ్యాప్త రేషన్ డీలర్ల సమ్మె, గౌరవ వేతనం,కమిషన్ పెంపుకై రేషన్ డీలర్ల సంక్షేమ జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం డీలర్ల కొరకు మానిఫెస్టో లో పెట్టిన 5000 రూపాయల గౌరవ వేతనం, 300 రూపాయల కమీషన్ పెంపును వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. జాయింట్ కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో ప్రధాన డీలర్ల సమస్యలు ,రేషన్ షాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకులను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరాం అని తెలిపారు. దుమ్ము, దూళితో తరచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలి అని డిమాండ్ చేశారు.బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలి అని తెలిపారు.రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు స్పాట్లోనే రూ.30000 చెల్లించాలి.గత 10 సంవత్సరాలుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలి అని వారి డిమాండ్ చేశారు.గోదాముల నుండి భారీ ఆన్లైన్ వెయింగ్ కాంటాల(లారీని తూకం వేసే విదంగా)ద్వారా రేషన్ షాపులకు సరుకుల పంపిణీ జరిగేలా గోదాం ప్రాంగణంలో శాశ్వత ప్రతిపదికన వే-బ్రిడ్జిలను ఏర్పాటు చేయలి అని వారు డిమాండ్ చేశారు. పోర్టబిలిటీ సిస్టం వచ్చినందున రేషన్ కార్డుల బైఫర్గేషన్ విదానాన్ని నిలుపుదల చేసి,నూతన షాపుల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి. అత్యవసరమయితే గ్రామీణ ప్రాంతాల్లో 800 కార్డులు, పట్టణ ప్రాంతాల్లో 1200 కార్డులకు పైబడి ఉన్న రేషన్ షాపులను మాత్రమే బైఫర్గేషన్ చేయాలి అని వారు అన్నారు. కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలి.ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి చేపట్టే మా ఆథరైజేషన్ రిణీవల్స్ ను ఎలాంటి రిణీవల్స్ లేకుండా శాశ్వత ప్రాతిపదికన కొనసాగించాలి. గోదాముల నుండి రేషన్ దుకాణాలకు చేర్చేసరికి బియ్యం తరుగు వచ్చి డీలర్లు నష్టపోతున్నందున,తరుగుదల క్రింద 2% బియ్యం కోటాను అదనంగా అందించాలి.రేషన్ దుకాణాల అద్దె ను ప్రభుత్వమే భరించాలి అని వారు డిమాండ్ చేశారు. ఏ నెల కమీషన్ ను ఆ నెల లోనే రేషన్ డీలర్ల ఖాతాలో జమ చేయాలి. హైదరాబాద్ లో "రేషన్ భవన్" నిర్మాణానికి 1000 చదరపు గజాల స్థలం కేటాయించాలి. రేషన్ డీలర్లలో ఉన్నత విద్యా వంతులైన వారికి శాఖాపరమైన పదోన్నతులను కల్పించి వారి సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలి. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం ముత్తయ్య ,జిల్లా కోశాధికారి బానోత్ బాలు, గౌరవ సలహాదారుడు జి హేమచందర్ ,టేకులపల్లి మండల అధ్యక్షులు ఆంగోత్ సంతులాల్ ,జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటేష్ ,జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ భాగ్యమ్మ ,డీలర్లు పి.రాణి,కే పద్మ,అనంతరాములు,ఎస్ రాణి,వెంకటేశ్వర్లు,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటలు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి : సీఐ శ్రీలక్ష్మి.

- మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం



**జూలూరుపాడు, ఆగష్టు 25(ప్రజా జ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలను సోమవారం సిఐ శ్రీలక్ష్మి. మండల విద్యాధికారి జంకీలాలతో కలిసి ప్రారంభించారు. మండల వ్యాప్తంగా ఉన్న ఉన్నత పాఠశాలలకు సంబంధించిన విద్యార్థి విద్యార్థినులతో పాటు కస్తూర్బా గాంధీ పాఠశాల బాలికలు. ఏ జి హెచ్ ఎస్ పడమటి నరసాపురం కు చెందిన బాలికలు కూడా మండల స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు ఈ గేమ్స్ రెండు రోజులు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా సిఐ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆటలు మానవ జీవితంలో ఒక భాగం అని శారీరక శ్రమ ఉంటేనే మానసిక ఉల్లాసం ప్రశాంతతలు ఉంటాయని శారీరకంగా దృఢంగా ఉంటారని అందుకోసం ఆటలు ఆడాల్సిన అవసరం ఉందని అన్నారు . ప్రస్తుత పరిస్థితుల్లో ఆటలు పై శ్రద్ధ తక్కువైపోతుందని ఆటల ద్వారా సారీ శారీరక శ్రమ పెంచుకొని ప్రశాంత వాతావరణంలో విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రదర్శించుకోవాలని అన్నారు కార్యక్రమంలో హెడ్మాస్టర్లు లక్ష్మీ నరసయ్య జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ రవి పాల్గొన్నారు.